హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.169	245	279
సూర్యాపేట	రూ.170	250	280
నల్లగొండ	రూ.166	252	286

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 ׀ కనిష్ఠం 24.4

ఫసల్ బీమాతో
ధీమా కలిగేనా?



- ఈ వానాకాలం నుంచే అమలుకు ప్రభుత్వం యోచన
- గ్రామం యూనిట్‌గా వరి, కంది, మండల యూనిట్‌గా పత్తి
- వర్షాధార పంట పత్తికి బీమాపై గందరగోళం
- పరిహారం ఎంత చెల్లిస్తారో తెలియని పరిస్థితి
- ప్రీమియం చెల్లింపు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే

నల్లగొండ, మే 23: కేంద్ర ప్రభుత్వం ఈ వానాకాలం నుంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై)ను అమలు చేయనుంది. ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు, రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. రాష్ట్రంలో గత ప్రభుత్వం పీఎంఎఫ్‌బీవై అమలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో అమలుకు నోచుకోలేదు. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ అంగీకారానికి రావడంతో ఈ వానాకాలం సీజన్ నుంచే బీమా అమలుకానుంది. ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేయనున్నారు. వానాకాలంలో వరి, పత్తి, టమాట, కంది పంటలకు బీమా అమలు కానుండగా, యాసంగిలో వరి, వేరుశనగ పంటలకు వర్తించనుంది.

రైతుల్లో పలు సందేహాలు

రైతులు ప్రీమియం చెల్లించే అవసరం లేకున్నా, పరిహారం ఎలా ఇస్తారనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రైతులు పంటలు సాగు చేసే ముందు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద పంటల వివరాలు నమోదు చేయించాలి. ఆ పంటలకు మాత్రమే బీమా వర్తిస్తుంది. అయితే కేంద్రం చెప్పిన పంటలు సాగు చేస్తేనే బీమా వస్తుందని అధికారులు చెబుతున్నారు. పంట నష్టం జరిగిన వెంటనే 25శాతం నగదును రైతుల ఖాతాలో జమ చేస్తారు. పంట నష్టం అంచనాకు స్మార్ట్ ఫోన్ ద్వారా ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. అయితే పంట నష్టం జరిగితే గతంలో బీమా కంపెనీలు పెద్దగా స్పందించిన దాఖలాలు తక్కువే. పలు తిరకాసులు పెట్టి రైతులను ముప్పు తిప్పలు పెట్టిన సందర్భాలు ఉన్నాయి.

మండల యూనిట్‌గా పత్తికి బీమాతో నష్టమే

గ్రామం యూనిట్‌గా వరి, కందిని ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో చేర్చారు. వరి నీటి ఆధారంగా సాగవుతుంది. కాబట్టి నష్టం జరిగితే గ్రామాల్లో అక్కడికక్కడే అంచనా వేసే అవకాశం ఉంది. పత్తి విషయానికి వచ్చే సరికి మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారు. దీంతో పలు సమస్యలు ఎదురుకానున్నాయి. ఒక మండలంలో ఓ ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా, మరికొన్ని గ్రామాల్లో తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల వారీగా వర్షం నమోదును లెక్కించేందుకు పరికరాలు లేవు. దీంతో పాటు రేగడి భూమిలో పత్తి దిగుబడులు ఒక తీరుగా, ఎర్ర నేలల్లో మరోలా, చౌడు నేలల్లో ఇంకో తీరుగా ఉంటాయి. ఈ నేపథ్యంలో వర్షాధార పంట అయిన పత్తి మండలం మొత్తం దెబ్బ తింటేనే బీమా చెల్లించేలా మార్గదర్శకాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో వరి తరువాత పత్తి అత్యధికంగా సాగవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పత్తి దెబ్బతింటే మండలాన్ని యూనిట్‌గా పరిగణిస్తే రైతులకు పరిహారం వచ్చే పరిస్థితులు తక్కువ.

పంటలపై సోషల్ ఆడిట్ తరువాతే బీమా?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12లక్షలకు మందికి పైగా రైతులు ఉన్నారు. మూడు జిల్లాల్లో 21.50లక్షల ఎకరాల్లో వరి, పత్తితో పాటు ఇతర పప్పుదినుసు పంటలు సాగు కానున్నాయి. ప్రధానంగా వరి 11లక్షల ఎకరాలకు పైగా సాగు కానుండగా, పత్తి 9లక్షల ఎకరాల్లో సేద్యం అవుతోంది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలోనే 5.40లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుంది. యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో సైతం వరి తరువాత పత్తిదే అగ్రస్థానం. మరో 3.50లక్షల ఎకరాల్లో కందితో పాటు ఇతర పప్పు దినుసులు, కూరగాయలు సాగవుతాయి. ఈసారి ఫసల్ బీమా యోజన అమలవుతుండటంతో రైతులు పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి. పంట నష్టం జరిగినప్పుడు అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహిస్తారు. సోషల్ ఆడిట్‌లో తేడా ఉంటే పరిహారాన్ని నిలిపివేస్తారు. ఇన్సూరెన్స్ కంపెనీలు ఆడిట్ సమాచారాన్ని తీసుకున్న తరువాతే నష్టంపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమాతో రైతులకు ప్రయోజనం కలుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏ పంటలు సాగుచేశారో అధికారుల వద్ద నమోదు చేయించాలి. పంట నష్టం జరిగినప్పుడు రికార్డులో ఒకలా, సాగు మరోలా ఉండకూడదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాగుచేస్తున్న పంటలను రికార్డుల్లో నమోదు చేయించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బీమా పొందాలి.

పి.శ్రవణ్ కుమార్, జేడీఏ, నల్లగొండ

రుణమాఫీలో
స్పష్టత కరువు


- సహకార సంఘాల నుంచి వివరాలు సేకరిస్తున్న బ్యాంకులు
- ఎలాంటి ఆదేశాలు రాలేదంటున్న వ్యాణిజ్య బ్యాంకర్లు
- రుణమాఫీకి కటాఫ్ 2023, డిసెంబరు 9
- రుణాలు తీసుకున్న కటాఫ్ తేదీల్లో గందరగోళం
- చెల్లించిన వారికీ మాఫీ వర్తించదంటున్న అధికారులు

మోత్కూరు, మే 23: రైతులకు ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించగా, ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. సహకార సంఘాల నుంచి డీసీసీబీలు, ఫైనాన్స్ చేసిన బ్యాంకులు రైతుల రుణాల వివరాలు సేకరిస్తున్నాయి. రుణమాఫీకి 2023, డిసెంబరు 9ని ప్రభుత్వం కటాఫ్ తేదీగా నిర్ణయించింది. కొన్ని సహకార సంఘాల సీఈవోలు 2019, ఏప్రిల్ 1కి ముందు రుణాలు తీసుకుని ఇప్పటి వరకు చెల్లించని వారికి మాఫీ వర్తించదని చెబుతుండగా, మరి కొన్ని సంఘాలు 2018 డిసెంబరు 12 కటాఫ్ తేదీగా చెబుతున్నాయి. ఈ విషయంలో స్పష్టత రావడం లేదు. వాణిజ్య బ్యాంకర్లు మాత్రం తమకు ప్రభుత్వం సమాచారం లేదంటున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో, అప్పుడు రుణాలు తీసుకున్న రైతులు చెల్లించలేదు. కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.1లక్ష సంపూర్ణంగా మాఫీ కాలేదు. దీంతో 2018లో రుణాలు తీసుకున్న రైతుల్లో చాలా మంది అప్పటి నుంచి బాకీ పడి ఉన్నారు. కొన్ని సహకార సంఘాల్లో వడ్డీ తీసుకొని బుక్ అడ్జెస్ట్‌మెంట్ ద్వారా రుణాలు రెన్యువల్ చేయగా, మరి కొన్ని సంఘాలు రెన్యువల్ చేయలేదు. దీంతో 2018, డిసెంబరు, 2019 ఏప్రిల్ 1కి పూర్వం రుణాలు తీసుకున్న రైతులు నేటికీ ఉన్నారు. వీరికి తాజాగా రుణమాఫీ వర్తించదని పలువురు భావిస్తున్నారు.

రుణాలు చెల్లించిన రైతులకు వర్తించని మాఫీ

ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఆ డబ్బు వస్తుందని, అప్పుడు దాన్ని ఇస్తామని, ప్రస్తుతం మాత్రం అప్పు చెల్లించాలని పలు బ్యాంకుల అధికారులు రైతులను ఒత్తిడి చేసి రుణాల రికవరీ చేశారు. బ్యాంకు అధికారుల ఒత్తిడికి తట్టుకోలేక చాలా మంది రైతులు రుణాలు చెల్లించారు. రుణాలు చెల్లించిన వారిలో కొందరు తిరిగి రుణం తీసుకోగా, మరి కొందరు తీసుకోలేదు. తిరిగి రుణాలు తీసుకోని వారి అప్పు క్లోజ్ అయినందున వారి వివరాలు పంపవద్దని డీసీసీబీ సహకార సంఘాలకు ఇచ్చిన మార్గదర్శకాల్లో పేర్కొన్నాయి. దీంతో వారు లబ్ధి పొందే అవకాశం లేనట్లు సమాచారం. పంట రుణాలు, వ్యవసాయ గోల్డ్‌లోన్స్ తీసుకున్న రైతుల వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో సహకార సంఘాల నుంచి డీసీసీబీ సేకరిస్తోంది.



1. Loans sanctioned on or after 12-12-2018 should be included.
2. Loan accounts having the outstanding balance as on 09-12-2023 are to be included. The principal outstanding and interest accrued as on 09-12-2023 should be calculated and mentioned.
3. The data must be furnished in compliance with "once-only" principle. The data that is shared with the Government must be complete and correct the very first time itself. There may be no permission to edit the data after that.
4. Branches are requested to conduct due

సూర్యాపేట జిల్లా తిమ్మాపురం సహకార సంఘానికి వచ్చిన మార్గదర్శకాల మెసేజ్

అందరికీ మాఫీ వర్తింపజేయాలి



రైతులు రుణాలు ఎప్పుడు తీసుకున్నారనే దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్ తేదీ 2023 డిసెంబరు 9 వరకు బాకీ ఉన్న రైతులందరి రుణాలు మాఫీ చేయాలి. 2018, 2019కి ముందు రుణాలు తీసుకున్న వారి వివరాలు ఇవ్వవద్దని బ్యాంకుల నుంచి మార్గదర్శకాలు వచ్చాయని తెలిసింది. వడ్డీని పరిగణనలోకి తీసుకోకుండా, అసలు మాత్రమే తీసుకుంటున్నట్టు సమాచారం. అలా కాకుండా మొత్తం మాఫీ చేయాలి.

బొల్లెపల్లి వెంకటయ్య, రైతు, మోత్కూరు మునిసిపల్ వైస్‌చైర్మన్

చేయి గుర్తుకు ఓటేస్తే
రైతులకు కాంగ్రెస్ చెయ్యిచ్చింది

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



రుద్రవెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కిషన్‌రెడ్డికి మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

బీబీనగర్, మే23: మోసపూరిత వాగ్దానాలను నమ్మి చేయి గుర్తుకు ఓటేస్తే కాంగ్రెస్ రైతులకు చెయ్యి ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంరాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నో కష్టాలకు ఓర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకోవాలనుకున్న రైతులు ధాన్యాన్ని కల్లాలనుంచి నేరుగా కేంద్రాలకు తీసుకొస్తే కొనుగోళ్లు నిలిచిపోయి వసతి సౌకర్యాల్లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ 45 రోజులుగా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కొనుగోళ్లకోసం రైతులు కళ్లల్లో ఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందన్నారు. అకాల వర్షాలకు ధాన్యం కుప్పలు కాంటా వేసిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిసి మొలకెత్తాయన్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి పరిహారం చెల్లించాలన్నారు. గ్యారంటీల్లో ఒక్కటైన క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఒక్కటని అయితే సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట తప్పారని, సన్నాలతోపాటు అన్ని రకాల ధాన్యానికి బోనస్ రూ.500 చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే తక్షణమే గద్దె దిగాలని డిమాండ్‌చేశారు. ధాన్యం సేకరణకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, ప్రభుత్వం ఎంత ధాన్యాన్ని అమ్మినా ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాంటప్పుడు ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతంచేసి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, వానాకాలం పంటలకు కొత్త రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, సురకంటి రంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్, జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి


- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫరూఖీ



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ ముషరఫ్ ఫరూఖీ

భువనగిరి టౌన్, మే 23: వర్షాకాలం సమీపిస్తుండడంతో అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకొని వర్షాలు కురిసే సమయానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తం కావాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫరూఖీ అన్నారు. గురువారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా ట్రాన్స్‌కో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి మరమ్మతులు చేయాలన్నారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని, విద్యుదాఘాతానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి నష్టనివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జంగల్ కట్టింగ్ పూర్తి చేయాలని సబ్‌స్టేషన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వేసవి ముగింపు, వర్షాకాలం ప్రారంభంలో తలెత్తే సమస్యలన్నింటిపై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, మరమ్మతుకు అవసరమైన సామగ్రి, నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వినియోగదారుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విధుల నిర్వహణలో సిబ్బంది కూడా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గాలులు, భారీ వర్షాలు, తుఫాను సమయాల్లో పునరావాసం, మరమ్మతులు, విద్యుత్ పునరుద్ధరీకరణ పనుల్లో సెలవులతో నిమిత్తం లేకుండా సిబ్బంది అందరూ పాల్గొనాలని సూచించారు. సమావేశంలో ట్రాన్స్‌కో సీజీఎం భిక్షపతి, ఎస్ఈ శ్రీనాథ్, ఎస్‌వో రామచంద్రుడు, డీఈలు, ఏడీఈలు పాల్గొన్నారు.

వేడెక్కిన శాసనమండలి సమరం



- బలం, బలగాలను మోహరించిన మూడు ప్రధాన పార్టీలు
- ఉధృత ప్రచారంతో అందరి దృష్టి ఈ ఎన్నికపైనే

నల్లగొండ, మే 23 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసనమండలి ఉప ఎన్నిక సమరంలో ప్రచారం వేడెక్కింది. బలమైన అభ్యర్థులను బరిలో దింపిన మూడు ప్రధాన పార్టీలు సీటు గెలవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న (నవీన్‌కుమార్), బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్‌రెడ్డి బరిలో నిలవగా, వారి తరఫున ఆయా పార్టీల కీలక నేతలంతా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆయా పార్టీల అధినేతలు రంగంలోకి దిగి వ్యూహాలు, ప్రతివ్యూహాలు అమలు చేస్తున్నారు. మూడు పార్టీలు అభ్యర్థుల తరఫున కీలక నేతలందరినీ ప్రచారం కోసం, పోల్ మేనేజ్‌మెంట్ కోసం జిల్లాల్లో మోహరించాయి. ప్రతీ ఓటరును చేరేలా వ్యూహాన్ని రచించి అమలు చేస్తున్నారు. మూడు పార్టీలూ పోటాపోటీ వ్యూహంతో ముందుకెళ్తుండటం, పోలింగ్ సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయం వాడివేడిగా సాగుతోంది.

అవకాశం కోసం బీజేపీ

పట్టభద్రుల స్థానంపై బీజేపీ ఈసారి ఆశలు పెంచుకుంది. పార్టీ తరఫున 2021లో బరిలో నిలిచిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డినే మరోసారి రంగంలోకి దింపింది. ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించడం కోసం కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రచారంలో పాల్గొనడమేగాక, రాజ్యసభసభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, కీలక నేతలు డీకే.అరుణ, ఈటల రాజేందర్‌ను ప్రచారంలోకి దింపారు. ఓ వైపు ఉధృతంగా ప్రచారం సాగేలా ప్రణాళిక అమలు చేస్తున్న బీజేపీ నేతలు, మరోవైపున తెరవెనక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఓటర్లను గ్రూపులుగా విభజించి ప్రతీ గ్రూపుతోనూ అభ్యర్థి లేక కీలకమైన పార్టీనేత సమావేశమై పార్టీ అభ్యర్థి గెలుపునకు మద్దతివ్వాల్సిందిగా కోరుతున్నారు. ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ నేతలు, గతానికి భిన్నంగా ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్లు ఉధృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఓటర్లను కలుస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై కొట్లాడాలన్నా, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి పనిచేయించాలన్నా బీజేపీ అభ్యర్థితోనే సాధ్యమని, ఆయన్నే గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరుతున్నారు. అధిష్ఠానం పట్టుదలగా ఉండడంతో బీజేపీ నేతలు, కార్యకర్తలు సీరియస్‌గా పనిచేస్తుండడంతో పోరు వేడెక్కింది. మరోవైపున తెరవెనకగా ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యూహకర్తలు, ఫుల్‌టైమర్లు ఇప్పటికే జిల్లాల్లో పాగావేసి ఓటర్ల జాబితాలను వడబోసి వారిని కలిసి ఓట్లు అభ్యర్థించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. గతం లో బలహీనమైన స్థానాలుగా భావించిన చోట, అత్యంత బలమైన పోటీదారులున్నచోట ఇలాంటి వ్యూహం అమలు చేసి విజయం సాధించామని, ఈసారి అంతే పట్టుదలతో ఈ స్థానంపై దృష్టి పెట్టామని, ఈసారి గెలుపు తమదేనని సీనియర్లు ధీమావ్యక్తం చేస్తున్నారు.

సిట్టింగ్‌ను నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్

సిట్టింగ్ స్థానమైన పట్టభద్ర ఎమ్మెల్సీ సీటును నిలబెట్టుకోవడం కోసం బీఆర్ఎస్ పట్టుదలగా వ్యవహరిస్తోంది. పార్టీ తరఫున ఏనుగుల రాకేష్‌రెడ్డిని పోటీలో నిలిపింది. ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థిని నేరుగా విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు, తమ అభ్యర్థి గుణగణాలు, మేధస్సుని ప్రధాన ప్రచారాస్త్రంగా తెరమీదకు తెచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఈ ఎన్నికను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఒక్క సీటుతో ప్రభుత్వమేమీ మారదని, కానీ తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అటు కేంద్రాన్ని ప్రజల తరఫున నిలదీస్తారని, ప్రశ్నించే గొంతుకగా రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డితో పాటు ఇతర మాజీ మంత్రులు ఇప్పటికే నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల సమ్మేళనాల్లో పాల్గొని ప్రచారం సాగించగా, మరోవైపున పట్టభద్రుల ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహాత్మకంగా నియోజకవర్గాల్లో మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కీలకనేతలను ఇన్‌చార్జీలుగా నియమించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యేలతో పాటు, ఈ ఇన్‌చార్జిల ద్వారా బూత్‌లెవల్ సమావేశాలు నిర్వహిస్తూ, ఓటర్లను కలుస్తూ, తమకు మద్దతివ్వాలని కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఆయా వర్గాలు అధికంగా ఉండే చోట వారిని ప్రభావితం చేసే నేతలను ఇన్‌చార్జిలుగా నియమించారు. 2021 ఎన్నికలో తమకు వచ్చిన ప్రతి ఓటూ ఈసారి కూడా తమకే పడేలా బీఆర్ఎస్ నేతలు కృషి చేస్తున్నారు. మొత్తంగా మూడు పార్టీలు, ముగ్గురు అభ్యర్థులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎన్నికను తీసుకోవడంతో అందరి దృష్టి ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై పడింది.

మల్లన్న గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్

కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (నవీన్‌కుమార్) గెలుపుకోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి మంత్రులు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. మల్లన్నను గెలిపించడం తక్షణ కర్తవ్యమని, నియోజకవర్గ పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలంతా కంకణబద్ధులవ్వాలని సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మల్లన్నను గెలిపిస్తే నిరుద్యోగులకు, ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటారని సూచించారు. ఎమ్మెల్యేలు వారి పరిధిలో పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల వివరాలు సేకరించి గ్రాడ్యుయేట్స్ మద్దతు కోరాలని నిర్ణయించారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్ల సమ్మేళనాలు నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కలిశారు. ప్రతిరోజూ కీలకనేతలంతా వారి పరిధిలోని ఓటర్లతో ఫోన్లలో మాట్లాడుతూ, సమావేశాలు నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, మల్లన్న టీమ్ సభ్యులు కూడా పోలింగ్‌బూత్‌ల వారీగా ఓటర్లను సంప్రదిస్తూ ఆయన గెలుపు ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఇప్పటికే 2015లో, 2021లో వరుసగా రెండు పర్యాయాలు మల్లన్న పోటీచేయగా, 2021లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆయన, అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బలమైన పోటీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి రావడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా నియోజకవర్గ పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలంతా మల్లన్నకు మద్దతుగా పనిచేస్తుండడం ప్రచారంలో కలిసొస్తోంది. ఓ వైపు ఉధృతమైన ప్రచారం సాగిస్తూ, మరోవైపు కీలకమైన పోల్‌మేనేజ్‌మెంట్‌కు కూడా కాంగ్రెస్ ఇప్పటికే శ్రీకారం చుట్టింది. మల్లన్న గెలుపు కోసం వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ముందుకు వెళ్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఓటు గోప్యత చాలా కీలకం
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి అర్బన్, మే 23: భువనగిరి లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం ఏఆర్వోలు, నోడల్ అధికారులతో సమావేశమై లెక్కింపునకు చేపట్టే ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించి ఆయన మాట్లాడారు. లెక్కింపు ప్రక్రియలో ఓటు గోప్యత చాలా కీలకమని, స్ట్రాంగ్‌రూం నుంచి లెక్కింపు హాల్‌వరకు లెక్కింపు తర్వాత తిరిగి స్ట్రాంగ్ రూంకు ఈవీఎంలను సీల్ వేసి భద్రపరిచే ప్రక్రియలో ప్రతీ దశలో కూడా ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. లెక్కింపు కమ్యూనికేషన్ ప్లాన్, ఏజెంట్ల నియామకంలో చేపట్టాల్సిన జాగ్రత్తలు, లెక్కింపు సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాట్లు, సీల్ వేసేటప్పుడు చేపట్టాల్సిన జాగ్రత్తలు కంప్యూటర్లు, స్కానర్లు, ప్రింటర్లు, స్టేషనరీ, లెక్కింపు కేంద్రంలో కావాల్సిన వసతులు ఫర్నీచర్, తాగునీరు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఉప ఎన్నికల అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆలేరు ఏఆర్వో కే.గంగాధర్, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహీంపట్నం ఏఆర్వోలు డి.సుబ్రమణ్యం, పూర్ణచందర్, బీఎస్ లత, డి.కొమురయ్య, కే.అనంతరెడ్డి, నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

రాజాపేట: ధాన్యం కొనుగోలును త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అదేశించారు. రాజాపేట మండలం రేణికుంట ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఆయనవెంట సివిల్ సప్లయి జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ దామోదర్, పీఏసీఎస్ చైర్మన్ భాస్కరొరెడ్డి, సీఈవో శేఖర్, తదితరులు ఉన్నారు.

WALK - IN - INTERVIEW

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.

ఆంధ్రజ్యోతి

అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్ (ACO)

నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్

అభ్యర్థి తన జోన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్స్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హత ఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.

పై అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హజరుకాగలరు

ఇంటర్వ్యూ తేది: 25-05-2024 ఉ॥ 10:00 నుండి మ॥ 1 గంటలు వరకు

ఇంటర్వ్యూ స్థలము : సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి కార్యాలయం,
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వేనెం. 1617,
అద్దంకి బైపాస్‌రోడ్, AMRP కెనాల్ వద్ద,
ఆర్జాలబావి గ్రామము, నల్లగొండ.

సెల్: 9985411394

మహోన్నత వ్యక్తి పెన్నా అనంతరామశర్మ

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న తమ్మినేని వీరభద్రం

నల్లగొండ రూరల్, మే 23: సమ సమాజం కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పెన్నా అనంతరామశర్మ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో పెన్నా అనంతరామశర్మ పార్థివదేహానికి గురువారం పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదన్నారు. అనంతరామశర్మ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. నిరంతరం పేదల హక్కుల కోసం పోరాడిన ఆయన మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు. నేటి రాజకీయాలు కలుషితమయ్యాయని, నాయకులు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కమ్యూనిస్టులకు చివరికి మిగిలేది ఎర్రజెండేనని, బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అనంతరామశర్మ పేద ప్రజల కష్టాలు తీర్చేందుకు పోరాడారన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ అనంతరామశర్మ నిస్వార్థ ఉద్యమకారుడన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, డీజీ. నరసింహారావు, ఎస్. వీరయ్య మాట్లాడుతూ అనంతరామశర్మ సీఐటీయూకు సలహాదారుడిగా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడారన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ. జహంగీర్, మల్లు నాగార్జునరెడ్డి, నాయకులు తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, నారి అయిలయ్య, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ ఉన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా
నిత్య తిరుకల్యాణోత్సవం



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, మే 23: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య తిరుకల్యాణపర్వాలు వైభవంగా కొనసాగాయి. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రాభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహనసేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణమండపంలో అధిష్ఠింపజేసి విశ్వక్సేనుడి తొలి పూజలతో కల్యాణతంతు నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమపూజలు చేశారు. ప్రభాతవేళ గర్భాలయంలోని స్వయంభువులను సుప్రభాతంతో మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో సంప్రదాయరీతిలో నిత్యపూజలు వైభవంగా కొనసాగాయి. అనుబంధ శివాలయంలో శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి నిత్యపూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం, శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.49,11,903 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

ఎంజీయూ ఇన్‌చార్జి వీసీగా నవీన్‌మిత్తల్

● బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్

నల్లగొండ, మే 23: మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్‌మిత్తల్ గురువారం హైదరాబాద్‌లో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నవీన్‌మిత్తల్ ఎడ్‌సెట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఆయనకు శుభకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రి, వీసీగా పదవి విరమణ చేసిన గోపాల్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్ తాళ్ల మృణాళిని, రిజిస్ట్రార్ అల్వాల రవి, తదితరులు ఉన్నారు.

ఉరుమడ్లలో కేంద్ర ప్రభుత్వ శిక్షణ ఉద్యోగులు



ఉరుమడ్లలో స్థానికులతో శిక్షణలో ఉన్న కేంద్ర ఉద్యోగులు

చిట్యాలరూరల్, మే 23: కేంద్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లో శిక్షణలో ఉన్న ఉద్యోగులు క్షేత్ర పర్యటనల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో పర్యటించారు. వారు గ్రామంలోని పంచాయతీ, జడ్పీ పాఠశాల, నర్సరీ, పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డ్, వైకుంఠధామం, రేషన్ దుకాణాలు, ఉపాధిహామీ పనులు, అంగన్‌వాడీతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలోని పనులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ, మౌలిక వసతులను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందంలో ఓం ప్రకాష్(ఢిల్లీ), సుభాష్‌సింగ్(రాజస్థాన్), దెబబ్రత మాలిక్(కలకత్తా), మోహిత్‌శర్మ(రాజస్థాన్), ఆయుష్‌రాజ్(పాట్నా) ఉన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

● నల్లగొండ జిల్లాలో ఘటన


నల్లగొండ, మే 23: బాలికను గర్భవతి చేసిన ఓ యువకుడిపై నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైనట్లు తెలిసింది. కేతేపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(16)ను అదే గ్రామానికి చెందిన యువకుడు గర్భవతిని చేసి అబార్షన్ చేయించేందుకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ఈ విషయం బయటికి తెలిసింది. మెడికో లీగల్ కేసుగా పరిగణించిన ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి.. బాధిత బాలికను నల్లగొండ జిల్లాకేంద్రంలోని భరోసా కేంద్రంలో ఉంచి వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించిన సమాచారం బయటకు రాకుండా ఉండేందుకు తీసుకున్న పకడ్బందీ చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు దర్యాప్తులో స్థానిక యంత్రాంగం ప్రమేయం లేకుండా చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై స్థానిక పోలీసులను సంప్రదించగా కేసు నమోదైన విషయం వాస్తవమే అయినా వివరాలు తెలపలేమని దాటవేస్తున్నారు. బాలిక తొమ్మిదో తరగతి పూర్తిచేయగా, యువకుడు, బాధిత బాలిక ఒకే వీధిలో నివాసం ఉంటారని తెలిసింది. సంఘటన అనంతరం యువకుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.

రేపే బ్రహ్మాండమైన విడుదల
LOVE ME చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఏ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఏ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/బ్రహ్మరాంబ/గిర్నార్ - 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఏ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఏ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70ఏ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పీవీఆర్ సినిమాస్ - మహారాంబాగ్ 2.05pm
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 7.10pm
INOX జీవీకే వన్ - మదీనగూడ 5.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఏ/సి - మూసాపేట్ 2.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం




లక్ష్మీకళ సినీప్లెక్స్ ఏ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఏ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 4వ వారం
BLOCKBUSTER HIT



ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
డీఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజెలెర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.40pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP

చింతచిగురు కోసేందుకు వెళ్లి..


హుస్సేన్(ఫైల్)

మేళ్లచెర్వు, మే 23: చింతచిగురు కోసేందుకు చెట్టు ఎక్కిన యువకుడు ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలో గురువారం జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన ఎస్‌కే. హుస్సేన్(40) మండలకేంద్రంలోని నాగుల చెరువు కట్టపై ఉన్న చింతచెట్టు ఎక్కి చిగురు కోస్తుండగా, ఎండిన కొమ్మపై కాలు పెట్టడంతో కొమ్మ విరిగి కింద పడి తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. హుస్సేన్ స్థానిక సిమెంట్ పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతని మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హుస్సేన్‌కు భార్య సాజీరా, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

తాటిచెట్టుపై నుంచిపడి గీత కార్మికుడి మృతి


మల్లయ్యగౌడ్(ఫైల్)

రామన్నపేట, మే 23: తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బొమ్మాయిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్యగౌడ్(55) వృత్తిలో భాగంగా గురువారం ఉదయం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కాడు. కిందికి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టుపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన తోటి గీత కార్మికులు ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో బాలుడికి గాయాలు

అర్వపల్లి, మే 23: విద్యుదాఘాతంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలకేంద్రంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి వెలుగు శేఖర్,పుష్ప దంపతుల కుమారుడు ఉత్తమ్‌కు మతిస్థిమితం సరిగా ఉండదు. దేవాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గోడపైకి ఎక్కిన ఉత్తమ్ తీగలను పట్టుకున్నాడు. మంటలతో పాటు భారీ శబ్దం వచ్చింది. ఉత్తమ్ తలభాగం, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108లో సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. దేవాలయ ఆవరణలో 50మంది పిల్లలు ఆటలు ఆడుతుండడంతో ఒక్కసారిగా మంటలు రావడంతో ఉలిక్కిపడి పరుగులు తీశారు.

మనస్తాపంతో గృహిణి ఆత్మహత్య



రేణుక (ఫైల్)

మోత్కూరు, మే 23: యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రానికి చెందిన మంచె రేణుక(38) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రేణుక భర్త కుమారస్వామి కిరాణ షాపు నడుపుతాడు. వారికి కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు నాని ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యాడు. బాగా చదవడం లేదని గురువారం తల్లి రేణుక అతనిని మందలించ డంతో ఇరువురు మధ్య తగాదా జరిగింది. దీంతో రేణుక మనస్తాపానికి గురై ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ సమయంలో భర్త కుమారస్వామి, కూతురు వైష్ణవి కిరాణ దుకాణంలోనే ఉన్నారు. రేణుక ఎంత సేపటికీ దుకాణంలోకి రాకపోవడంతో భర్త వెళ్లి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. పిలిచినా పలకకపోవడంతో తలుపులు ఊడదీసి చూడగా ఉరి వేసుకుని ఉంది. కిందికి దించి చూడగా అప్పటికే మృతిచెందింది. భర్త కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

దేవాలయంలో వెండి కిరీటం చోరీ

హుజూర్‌నగర్, మే 23: మండల పరిధిలోని అమరవరం గ్రామంలో గల లింగమంతుల స్వామి దేవాలయంలో గురువారం మధ్యాహ్నం చోరీ జరిగింది. దేవాలయం తలుపులు పగలగొట్టి 30తులాల వెండి కిరీటం, గద, శూలం అపహరించారు. అమరవరం గ్రామానికి దూరంగా ఉన్న గట్టుపై గల లింగమంతుల స్వామి ఆలయం నిర్మానుష్యంగా ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి విలువైన వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. ఈ విషయమై ఆలయ ఛైర్మన్ అమరబోయిన మట్టయ్య విలేకరులకు తెలిపారు. కాగా ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.


రసాయన పరిశ్రమలో కార్మికుడు మృతి



నాగరాజు(ఫైల్)

చౌటుప్పల్ రూరల్ మే, 23: యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని ఎస్వీ ల్యాబ్ పరిశ్రమలో బుధవారం రాత్రి ఓ కార్మికుడు మృతిచెందాడు. సీఐ ఆశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన కట్టబోయిన నాగరాజు(37) నాలుగేళ్లుగా ఎస్వీ ల్యాబ్ పరిశ్రమలో బ్లాక్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నాడు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని హనుమాన్‌నగర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం విధులకు వెళ్లిన నాగరాజు రాత్రి 8గంటల సమయంలో ప్లాంటు ఆవరణలో స్పృహ తప్పి పడిపోయాడు. తోటి కార్మికులు గమనించి వెంటనే చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతికి కారణాలు తెలియరాలేదని భార్య శిరీష పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతదేహానికి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. నాగరాజు భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నెల రోజుల క్రితమే కుమారుడు జన్మించాడు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా అదుకుంటామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చింది. రసాయన పరిశ్రమలోని రియాక్టర్ వద్ద వెలువడిన విష వాయువు పీల్చడంతోనే మృతిచెందినట్లు సహచర కార్మికులు ఆరోపిస్తున్నారు.

నాలుగు నెలల క్రితం అదృశ్యమై..

● వ్యక్తిని హతమార్చి మృతదేహాన్ని ముళ్లపొదల్లో వేసిన దుండగులు


రోదిస్తున్న లింగ్యానాయక్ కుటుంబసభ్యులు, సంఘటనా స్థలంలో పోలీసులు



భువనగిరి రూరల్, మే 23: నాలుగు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లి వ్యక్తి మృతదేహం లభించింది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పచ్చర్లబోడు తండాలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కునుసోతు లింగ్యానాయక్(40) జనవరి 11వ తేదీన అదృశ్యమయ్యాడు. అదే నెల 16వ తేదీన అతని తల్లి జుమ్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గ్రామానికి చెందిన భానోతు దేవ్‌సింగ్, పానుగోతు నరేష్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా ఈ నేరాన్ని అంగీకరించారు. గ్రామానికి చేరుకున్న పోలీసులు మూసీ వాగు మధ్యలోని గడ్డి పొదల్లో కుళ్లిన స్థితిలో ఉన్న లింగ్యానాయక్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఘటనా స్థలంలో వైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నాలుగు నెలల క్రితం గ్రామానికి చెందిన భానోతు దేవ్‌సింగ్, పాను గోతు నరేష్‌లు కునుసోతు లింగ్యానాయక్‌ను తండా శివారులో తలపై గొడ్డలితో నరికి హతమార్చి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లో చుట్టి మూటకట్టి అమానుష ప్రాంతమైన రెండు చిన్నేటి మూసీ వాగుల మధ్య గడ్డి పొదల్లో పడవేశారు. దర్యాప్తులో భాగంగా ఈ విషయాలను నిందితులు చెప్పడంతో తండా వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తండాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు పికెటింగ్‌తో పాటు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏసీపీ రవి కిరణ్‌రెడ్డి, రూరల్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ సంతోష్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫిర్యాదు చేసిన తల్లి జుమ్లి రెండు నెలల క్రితమే మృతి చెందింది. మృతుని భార్య సాలమ్మ కూతురు సంధ్య, కుటుంబ సభ్యులు సంఘ టనా స్థలం వద్ద కన్నీరుమున్నీరుగా విలపించారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కమనీయం.. మట్టపల్లి నృసింహుడి కల్యాణం


కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు


కల్యాణ తంతు నిర్వహిస్తున్న పండితులు

మఠంపల్లి, మే 23: తెలంగాణలో రెండో యాదగిరిగుట్టగా పేరుగాంచి కృష్ణానదీ తీరంలో స్వయంభువుగా విరాజిల్లుతున్న మట్టపల్లి లక్ష్మీ నృసింహుడి కల్యాణోత్సవం భక్తజనుల జయ జయ ధ్వనాల మధ్య వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో నేత్రపర్వంగా సాగింది. గురువారం తెల్లవారు జామున ఒంటి గంటకు ప్రారంభమైన స్వామి పరిణయోత్సవం నాలుగు గంటల వరకు కొనసాగింది. శ్రీమన్నారాయణుడిగా అలంకృతుడైన స్తంభోద్భవుడు గరుడ వాహనంపై రాజలక్ష్మి, చెంచులక్ష్మి దేవేరులు గరుడ వాహనంపై బుధవారం అర్థరాత్రి దాటాక వేదమంత్ర పఠనంతో సమస్త మంగళవాయిద్యాలతో కల్యాణ మండపం వరకు సాగిన ఉత్సవ మూర్తుల ఎదుర్కోళ్ల ఊరేగింపుతో మహోత్సవం ప్రారంభమై సాంప్రదాయ ప్రకారం శాస్త్రోక్తంగా వేదపండితలు బొర్రా వెంకట వాసుదేవాచార్యులు, పరాశరం వెంకటచార్యులు, నారాయణ హరికిరణచార్యులు పర్యవేక్షణలో శ్రీభూదేవి, రాజ్యలక్ష్మీ అమ్మవార్ల సమేత లక్ష్మీ నరసింహుడి కల్యాణం రమణీయంగా కమణీయంగా జరిపించారు. కంకణధారణ, కన్యావరణం తదుపరి మధుపర్క నివేదిక చేశారు. దాతలు సమర్పించిన పట్టు వస్త్రాలను అలంకరించి లగ్నాష్టకాలు పఠించారు. సుమూహూర్తంలో ఉభయ నాంచారులకు స్వామివారికి గుడజీర ధారణ చేశారు. భృగు పుత్రిక శ్రీదేవి, కశ్యప పుత్రిక భూదేవి అమ్మవార్లను స్తంభోద్భవునికి కన్యాదానం ఆచరించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణతో మాంగళ్య ధారణగావించి అక్షతారోపణం చేశారు. వేలాదిమంది భక్తుల నడుమ శుక్రవారం తెల్లవారుజామున రుత్విక్కులు, అర్చకుల సమక్షంలో కల్యాణోత్సవం పరిసమాప్తమైంది. కల్యాణ మహోత్సవంలో భాగంగా మూడో రోజు స్వామివారికి ద్రవిడ ప్రబంధ సేవాకాలము, మూల విరాట్ పంచామృత స్నానము, మహాభిషేకం, గరుడ వాహన సేవ, నృసింహోపాసనము, నీరాజన మంత్ర పుష్పములు తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రంలోని అన్ని కుల సత్రాల వారు భక్తులకు, ప్రయాణికులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండనవీన్, బొమ్మరెడ్డికోట్టిరెడ్డి, అర్చకులు, కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, శేషగిరిరావు, గోవిందరెడ్డి ఉన్నారు.

కల్యాణ మహోత్సవానికి భారీ బందోబస్తు

మట్టపల్లి మహాక్షేత్రంలో జరిగిన కల్యాణోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి అసౌక్యరాలు లేకుండా ఏర్పాట్లు చేశారు. వాహనాల పార్కింగ్, భక్తుల రద్దీ దృష్యా నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో పాటు మరో 120మంది కానిస్టేబుళ్లతో ఏర్పాటు చేశామని హుజూర్‌నగర్ సీఐ జి.చరమందరాజు మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. భక్తులకు నాగార్జున సిమెంట్స్, సాగర్ సిమెంట్స్, తంగేడ భవ్య సిమెంట్స్, గ్రేగోల్డ్ సిమెంట్స్ వారితో పాటు 1987-88 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు తాగునీరు, వైద్యం, మజ్జిగ, అల్పాహారం ఏర్పాటు చేశారు.

బియ్యపు గింజలపై నరసింహా నామం

బియ్యపు గింజలపై నరసింహ నామం రూపొందించిన యువతి కల్యాణోత్సవానికి ప్రత్యేకతగా నిలిచింది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుంటూరు గేయ వర్షిణి లక్ష్మి నరసింహునిపై ఉన్న భక్తితో 41 రోజులు మౌనవ్రతం, ఉపవాస దీక్ష పాటించింది. 36,116 నారసింహుని నామాలను బియ్యపు గింజలపై రాసేందుకు సంకల్పించి బియ్యపు గింజలపై రాయడం మొదలుపెట్టింది. 41 రోజులపాటు దీక్షలో ఉండి 36,116 నారసింహ నామలతో రూపొందించిన బియ్యపు గింజలను అక్షింతలుగా స్వామివారికి సమర్పించింది.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి


శ్రీశైలం(ఫైల్)

చిట్యాలరూరల్, మే 23: ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. చిట్యాలకు చెందిన ఆవుల శ్రీశైలం(42) తన కున్న ఆటోను నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. వృత్తిలో భాగంగా ఆటోను చౌటుప్పల్‌కు అద్దెకు మాట్లాడుకుని వెళుతున్నాడు. మార్గమధ్యలో వెలిమినేడులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే హైదరాబాద్ వైపునకు వెళుతున్న డీసీఎం వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో శ్రీశైలంకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించగా మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీశైలంకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య జయంతి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ-2 లింగయ్య తెలిపారు.

దైవదర్శనానికి వెళ్లి వస్తూ అనంతలోకాలకు..


రేఖప్రియాంక మృతదేహం

తిప్పర్తి: కుటుంబ సమేతంగా దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా కారు బోల్తా పడి భార్య మృతిచెందింది. భర్త పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలకేంద్రంలో గురువారం జరిగింది. ఎస్ఐ డి. రాజు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన చలువాది వెంకటశివ(33), ఆయన భార్య రేఖప్రియాంక(31) ఇద్దరూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వారు తమ ఇద్దరు కుమారులు నిక్షిత్(6), తేజ్ వర్ధన్(3)లతో కలిసి ఈ నెల 21వ తేదీన తిరుపతి దైవ దర్శనం కోసం తమ సొంత కారుకు హైదరాబాద్‌కు చెందిన కడియపుడి మహేంద్రను డ్రైవర్‌గా మాట్లాడుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారు. దర్శనం అనంతరం తిరిగి 22వ తేదీ రాత్రి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దాటిన తర్వాత గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడపడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ఉన్న రేఖప్రియాంకకు శరీరం లోపలి భాగాల్లో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. వెంకటశివ, ఇద్దరు కుమారులు, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వెంకటశివ పరిస్థితి విషమంగా ఉండడంతో గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ పల్టీ కొట్టి..


హేమంత్‌రెడ్డి(ఫైల్)

ఆత్మకూర్ (ఎస్): వేసవి సెలవుల్లో అమ్మమ్మ ఇంటికి వచ్చిన బీటెక్ విద్యార్థి ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఆత్మకూర్(ఎస్)కు చెందిన నంద్యాల మల్లారెడ్డి కూతురు శిరీషను ఖమ్మం జిల్లా తిరుమలాయిపాలెం మండలం ఏదులవారిగూడెం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డితో 22 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు. వారిలో హైదరాబాద్‌లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పెద్దకుమారుడు యలమరెడ్డి హేమంత్‌రెడ్డి(19) వేసవి సెలవుల్లో అమ్మమ్మ గారి ఇల్లు ఆత్మకూర్(ఎస్)కు వచ్చాడు. గురువారం ఉదయం తాత వాళ్ల వ్యవసాయ భూమి వద్దకు ట్రాక్టర్ పై వెళ్లి ఉదయం భూమి దున్ని వచ్చాడు. మరికొంత భూమి దున్నాల్సి ఉండగా సాయంత్రం మరోసారి ట్రాక్టర్‌పై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న బురద గుంటలో హేమంత్‌రెడ్డి పడి ఊపిరి అం దక అక్కడికక్కడే మృతిచెందాడు. అక్కడున్న వారు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

జూన్ నుంచి డ్రెస్‌కోడ్, ప్లాస్టిక్‌పై ప్రచారం



భువనగిరి అర్బన్, మే 23: ఆర్జిత పూజల్లో పాల్గొనే భక్తులు జూన్ 1 నుంచి ఖచ్చితంగా సంప్రదాయ దుస్తులు ధరించాలని, నేరుగా దర్శనాలకు వెళ్లే వారికి ఈ షరతు వర్తించదని ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. యాదగిరికొండపై ప్రధానాలయం వద్ద ఆయన మాట్లాడుతూ సంప్రదాయ దుస్తులు లేని భక్తుల కోసం అందుబాటులో ఉంచనున్నట్లు, అలాగే పూర్తిస్థాయిలో కొండపైన ప్లాస్టిక్ నిర్మూలనకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. క్యూలైన్‌లో దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఈ దుస్తుల నిబంధన వర్తించదన్నారు. గర్భాలయంలో ప్రవేశం, ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులకు మాత్రమే డ్రెస్‌కోడ్ వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం గురువారం నుంచే విస్తృత ప్రచారం చేపట్టామన్నారు. ఆలయం వ్రత, కల్యాణ మండపాలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, టోల్‌గేట్లు, దుకాణాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని, అందరికి అవగాహన వచ్చిన తర్వాతే నిబంధనలు అమలు చేస్తామన్నారు. ఇతర ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టిన విధంగా ఇక్కడ కూడా ప్లాస్టిక్ రహిత యాదగిరిగుట్టగా మార్చుటకు అందరూ పని చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రత్యామ్నాయంగా ఆలయ సేవల్లో, కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లను వాడకం నిషేధించినట్లు తెలిపారు. జూన్ 1 వరకు దుకాణాల్లోని ప్లాస్టిక్‌కు సంబంధించిన వస్తువులు విక్రయించుకోవాలని సూచించారు.

వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసానికి సన్నాహాలు?

చిట్యాల, మే 23: నల్లగొండ జిల్లా చిట్యాల మునిసిపల్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అధికార పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న వైస్ చైర్మన్ బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తి కావడంతో అతనిని పదవీచ్యుతుడిని చేయాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ మేరకు సన్నహాలు ప్రారంభించింది. చిట్యాల మున్సిపాలిటీలో 12వార్డులు ఉండగా ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్-6, కాంగ్రెస్-4, ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్-2 స్థానాలు గెలుచుకున్నాయి. కోఆప్షన్ సభ్యుడి(ఎమ్మెల్యే) ఓటుతో బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కైవసం చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు కౌన్సిలర్లు అటు, ఇటు పార్టీలు మారడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికలైన కొద్దిరోజులుకే ఫార్వర్డ్‌బ్లాక్‌కు చెందిన ఓ కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికలు మరో వారం రోజులు ఉన్న సమయంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన ఫార్వర్డ్‌బ్లాక్ కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరారు. మరో ఫార్వర్డ్‌బ్లాక్ కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఏడుగురు కౌన్సిలర్ల మద్దతుండగా, బీఆర్ఎస్‌కు ఐదుగురు కౌన్సిలర్లున్నారు. అవిశ్వాసానికి 8మంది కౌన్సిలర్ల మద్దతు అవసరముండగా, మరో బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను సంప్రదించగా ఒప్పుకున్నట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానం పర్యవేక్షణకు కోసం నియోజకవర్గ ముఖ్యనేత ముగ్గురు పర్యవేక్షకులను నియమించినట్లు తెలిసింది. రేపో మాపో కౌన్సిలర్ల సంతకాలతో కూడిన లేఖ కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు తెలిసింది. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ఏడు నెలలే ఉండడం గమనార్హం.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి గురువారం మృతిచెందాడు. కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముతలపహాడ్ గ్రామానికి చెందిన ఆకారపు కృష్ణయ్య(47) స్కూటీపై తన స్వగ్రామానికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. కృష్ణయ్య మృతితో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగిపోయారు.

633అడుగులకు చేరిన మూసీ నీటిమట్టం

కేతేపల్లి, మే 23: హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం మరో అడుగు పెరిగి గురువారం సాయంత్రానికి 633అడుగులుగా (1.83టీఎంసీలు)నమోదైంది. ఈక్రమంలో 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు క్రమంగా జలకళ సంతరించుకుంటుంది. గురువారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో 634క్యూసెక్కులు నమోదైంది.

భక్తిశ్రద్ధలతో ఎరుకల నాంచారమ్మ జాతర


పూజల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మే 23: తెలుగు రాష్ట్రాల్లోని ఏకైక దేవాలయమైన ఎరుకల నాంచారమ్మ జాతరను యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లిలోని నాంచారమ్మ దేవాలయంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని అతి ప్రసిద్ధి గాంచిన ఎరుకల నాంచారమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా లాంఛనంగా నిర్వహిస్తోందన్నారు. కుల, మతాలకతీతంగా అందరూ అమ్మవారి జాతరను ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచు అందెల హరీష్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగంయాదవ్, నాయకులు సామ మధుసూదన్‌రెడ్డి, పాక మల్లేష్‌యాదవ్, భారత లవకుమార్, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, తోట శ్రీనివాస్, తోట బాబు, కుతాడి రాములు, కుతాడి సురేష్ తదితరులున్నారు. అదేవిధంగా నాంచారమ్మ జాతరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసీల్దారు శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. సాయంత్రం వేళ పోతరాజుల విన్యాసాలతో డప్పులు, వాయిద్యాల నడుమ విచిత్ర వేషధారణలో అలరించగా మహిళా భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

బీజేపీకి ఊహించని విధంగా మెజారిటీ


దేవరకొండలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఈటల రాజేందర్

దేవరకొండ, మే 23: పార్లమెంట్, ఎమ్మెల్సీ ఫలితాల్లో బీజేపీకి ఊహించని మెజారిటీ వస్తుందని బీజేపీ జాతీయ నాయకుడు, మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు నెలల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయలేదన్నారు. కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న ప్రశ్నించే గొంతుక కాదని, కాంగ్రెస్ నేతల ముందు పిల్లిలా తలవంచుతారని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ శాసన సభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, కేతావత్ లాలునాయక్, సైదిరెడ్డి, ఏటి కృష్ణ, చెనగోని రాములు, నక్క వెంకటేష్‌యాదవ్, వస్కుల సుధాకర్, నేతాళ్ల వెంకటేష్, గుండాల అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: హామీలు ఇవ్వడమే కాదు వాటిని అమలు చేస్తేనే ప్రజాపాలనగా రంజిల్లుతుందని మాజీమంత్రి, బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. మిర్యాలగూడలో జరిగిన పట్టణ పట్టభద్రుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో సహా 420 రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు ఫ్రీబస్సు సౌకర్యం తప్ప 6 నెలల కాలంలో మిగితా ఏ హామీని అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు సాధినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తంరెడ్డి, గోగు లచ్చిరెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, సజ్జల నాగిరెడ్డి, బంటు సైదులు, సరిత పాల్గొన్నారు.

పెద్దవూర: బీజేపీతోనే దేశంలో సమన్యాయం, సమతుల్యత జరుగుతుందని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. పెద్దవూరకు వచ్చిన ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 50ఏండ్లకు పైగా, రాష్ట్రాన్ని 40 ఏండ్లకు పైగా పాలించినప్పటికీ దళితులకు, మైనార్టీలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్‌నేత, జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డిలు పాల్గొన్నారు.

పెద్దవూర: బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈటెట రాజేందర్ కోరారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పెద్దవూరలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ బీజేపీ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, వెంకటేష్‌నేత, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి, ఏరుకొండ నరసింహ పాల్గొన్నారు.

● దేశంలో జరుగుతున్న ఎంపీ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఎన్నికలని, నరేంద్రమోదీని మూడోవసారి ప్రధానమంత్రిగా చూడలని దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావుతో కలిసి సూర్యాపేట నియెజవర్గం పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ క్యాలెండర్ వేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డికి చలనం లేదని విమర్శించారు. లో ఒకే జెండా ఎగరడానికి కారణం బీజేపీ అని అన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, బొబ్బ భాగ్యరెడ్డి, సత్యనారాయణ, కిషన్ పాల్గొన్నారు.

వికసిత్ భారతే మోదీ లక్ష్యం

నల్లగొండ, మే 23: వికసిత్ భారతే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తుంటే కాంగ్రెస్ మాత్రం విభజిత్ లక్ష్యంగా చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీ దేశాన్ని మూడు ముక్కలు చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ మాత్రం కులం, మతం, ప్రాంతం పేరిట రాజకీయం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఏ స్థాయికి అయిన దిగజారుతుందని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పేదరికానికి ప్రాధాన్యత కల్పించి రిజర్వేషన్లు అమలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం రిజర్వేషన్లను ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. జమ్ము కాశ్మీర్ ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. బీజేపీ పాలనలో మతపరమైన రాజకీయాలకు తావు లేదన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. ముస్లింలను బీసీఈలో చేర్చి నాలుగు శాతం అదనంగా రిజర్వేషన్ కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్ ఉన్నారు.

దర్జాగా ఇసుక దందా

● అర్ధరాత్రి అయితే చాలు ట్రాక్టర్ల శబ్దాలే
● నంబర్ లేని వాహనాల్లో తరలింపు
● కళ తప్పుతున్న ఆలేరు పెద్దవాగు




ఆలేరులో అర్ధరాత్రి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, సంచుల్లో నింపి రవాణాకు సిద్ధంగా ఉన్న ఇసుక

ఆలేరు రూరల్, మే 23: ఆలేరులో ఇసుక అక్రమ దందా మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రశ్నించే వారు కరువవడంతో ఎక్కువ మంది ఇసుక అక్రమ రవాణా దందానే ఎంచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆలేరు పెద్ద వాగుకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. నాటి స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో నాటి పోరాట వీరులకు ఈ వాగు అండగా, అడ్డాగా నిలిచింది. అలాంటి వాగు నేడు ఇసుక లేక కళావిహీనమైపోతోంది. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. సన్నటి ఇసుకతో కళకళలాడిన వాగు నేడు పెద్ద గుంతలతో కనిపిస్తోంది. అన్ని రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన వారికి సైతం ఇసుక ట్రాక్టర్లే దిక్కుగా వ్యాపారం కొనసాగుతోంది. వాల్టాకు తూట్లు పొడుస్తున్నా రెవెన్యూ, పోలీసు సిబ్బంది నిద్రపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అర్ధరాత్రి అయితే చాలు ట్రాక్టర్ల శబ్దాలే వినిపిస్తాయి.

రాజకీయ పలుకుబడితో..

ఆలేరు కేంద్రంగా అక్రమ ఇసుక దందా జోరుగా కొనసాగుతుండడంతో అందరూ ట్రాక్టర్లను కొనుగోలు చేసి ఇసుక దందానే వృత్తిగా ఎంచుకుంటున్నారు. అడపా దడపా రెవెన్యూ, పోలీసులు అధికారులు పట్టుకుంటే తమకున్న రాజకీయ పలుకుబడితో కేసులు లేకుండా చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహా అయితే ఎంతో కొంత ఫెనాల్టీ చెల్లించి తమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. నిత్యం పదులకు పైగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండడంతో త్వరలోనే ఆలేరు పెద్ద వాగు కనుమరుగు కానున్నదని పర్యావరణ హితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లలో..

ఇసుకను తరలించే ట్రాక్టర్లకు ఇక్కడ నంబర్‌ప్లేట్ కనిపించవు.. నిబంధనల ప్రకారం రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వాలంటే ఇంజన్‌కు, ట్రాలీకి సైతం నెంబర్లు ఇవ్వాల్సిందే. నంబర్ ప్లేట్ ఉంటే తమ వాహనం ఎవరి కంటనైనా పడి పోలీసులకు సమాచారం ఇస్తే ఎక్కడ కేసులవుతాయోనన్న భయంతో నంబర్ ప్లేట్‌లేని ట్రాక్టర్ల ద్వారానే ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో గృహ అవసరాల కోసమంటూ ట్రాలీల ద్వారా సైతం ఇసుకను తరలిస్తున్నారు.

రైల్వే గేట్ మూసి వేతతో మరింత స్వేచ్ఛ

అక్రమ ఇసుక రవాణాదారులకు రైల్వే గేటు మూసి వేయడం కూడా వరంగా మారింది. వాగు ద్వారా ఇసుకను తరలించాలంటే గతంలో రైల్వే గేట్ నుంచే వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు మూసి ఉండడంతో అక్రమ దందాదారులకు అనుకూలంగా మారింది. ఎవరి కంటా పడకుండా ఇష్టమైన మార్గాల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు.

వాగు పరీవాహక గ్రామాల్లో..

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరుతో పాటు కొలనుపాక, సాయిగూడెం, మందనపల్లి, కొల్లూరు, తూర్పుగూడెం గొలనుకొండ తదితర గ్రామాల్లో ఉన్న ఈ పెద్ద వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.3వేల నుంచి రూ.4వేలు ఆదాయం వస్తుండడంతో అక్రమ రవాణాదారులకు కాసుల పంటగా మారింది. అక్రమ ఇసుక రవాణా దర్జాగా కొనసాగుతున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు నిద్ర మత్తులో ఉండి నియంత్రించలేక పోతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలసులు నిఘా పెంచి అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయా ఉంది.

నిత్యం కొనసాగుతున్న అక్రమదందా



ఆలేరు కేంద్రంగా ఇసుక అక్రమ రవాణా నిత్యం కొనసాగుతూనే ఉంది. ఎన్నికల కోడ్ ఉన్నా అదే రాత్రి సైతం అక్రమ ఇసుక రవాణా జరుగుతూనే ఉంది. గతంలో వారానికి ఒకరోజు మాత్రమే అనుమతులు ఇచ్చేది. ఇప్పుడు అనుమతులు లేకున్నా 24గంటలు అక్రమ రవాణా చేస్తూనే ఉన్నారు. వాహనాల చప్పుడు కారణంగా రాత్రిపూట నిద్రకూడా ఉండడం లేదు.

-పులిపలుకుల మహేష్, ఆలేరు

ప్రజలు మా దృష్టికి తీసుకురావాలి



అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు మా దృష్టికి తీసుకువస్తే కేసులు నమోదు చేస్తాం. నిఘా పెంచి అడ్డుకట్ట వేస్తాం.

-శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్, ఆలేరు

నాగిరెడ్డిపల్లిలో ఫెర్టిలైజర్ రేట్ పాయింట్

● జిల్లా రైతులకు తగ్గనున్న రవాణా ఖర్చు ● నేడు ప్రారంభించనున్న కలెక్టర్



నాగిరెడ్డిపల్లిలో ఫెర్టిలైజర్ నిలువ ఉంచే గోదాము

భువనగిరి రూరల్, మే 23: మండలం నాగిరెడ్డిపల్లిలోని పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ గోదాం కోరమండల్ ఫెర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ రేట్ పాయింట్ మంజూరైంది. ఈ వానాకాలం సీజన్‌లో ప్రాంత రైతులకు అన్ని రకాల ఫెర్టిలైజర్స్ అందుబాటులోకి రానుండడంతో పాటు ఫెర్టిలైజర్స్ కొనుగోలు చేసే రైతులకు రవాణా ఖర్చు భారం తగ్గనుంది. ఈ రేట్ పాయింట్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే శుక్రవారం ప్రారంభించనున్నారు. నలభై వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాములో కోరమండల్ ఫెర్టిలైజర్స్ సంబంధించి డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేసే డీలర్లకు, రైతులకు సమయ, దూర, రవాణా భారం తగ్గనున్నట్లు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె.అనురాధ తెలిపారు. ఇప్పటి వరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ దిగుమతి చేసుకొని యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎగుమతి చేసే వారు. ఇక్కడ నుంచి ఫెర్టిలైజర్స్ కోసం వ్యవసాయ శాఖ అధికారులు మార్క్‌ఫెడ్‌కు ఇండెంట్ పంపడం తదనంతరం స్టాకును బట్టి ఫెర్టిలైజర్స్‌ను దిగుమతి చేయడం తదితర అంశాలపై జాప్యం జరిగేది. దీంతో రైతులు కొద్దిమేర ఇబ్బందులకు గురయ్యేవారు. శుక్రవారం విశాఖపట్నం నుంచి ఈ గోదాముకు ఫెర్టిలైజర్ లోడ్‌తో వస్తున్న వ్యాగెన్‌ను కలెక్టర్ హనుమంత్ కె.జెండగే ప్రారంభించనుండడంతో జిల్లాలోని దాదాపు 3లక్షల మంది రైతులకు మేలు చేకూరనుంది.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



చౌటుప్పల్‌లో ఎరువుల దుకాణంలోని రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ

చౌటుప్పల్, మే 23: విత్తన డీలర్లు షాపులలో నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ హెచ్చరించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ఆకస్మిక తనిఖీ చేశారు. షాపుల్లో విక్రయిస్తున్న విత్తనాలను ఎరువులను మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజుతో కలిసి పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు విత్తన కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రైతులు తమకు అవసరమైన విత్తనాలను అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని కోరారు. సింగిల్ విండోల్లో సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందుబాటులో ఉంచామని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు రూ.20కోట్లు

● జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి



ముల్కలపల్లి పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న డీఈవో నారాయణరెడ్డి

తుర్కపల్లి, మే 23: జిల్లా వ్యాప్తంగా 532 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో రూ.20కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపడుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని దత్తాయపల్లి, తుర్కపల్లి, మల్కాపూర్, ముల్కలపల్లి గ్రామాల్లో పర్యటించి ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అత్యవసర పనులను చేపట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే 25శాతం నిధులు విడుదల చేసిందని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభించేలోగా పాఠశాలల్లో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల మరమ్మతు పనులు, విద్యుత్ సదుపాయం, మైనర్ రిపేరు వంటి పనులన్నీ పూర్తి చేసిన వెంటనే పాఠశాలకు రంగులు చేయాలన్నారు. ఈ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులదేనన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 51వేల మంది విద్యార్థులున్నారని, ఈ విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫాంను అందజేసేందుకు సమభావన మహిళలకు విద్యార్థుల కొలతలు, వస్త్రాన్ని అందజేశామని కుట్టు పనులు ప్రారంభమయ్యాయని, జూన్ 6వరకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తారని తెలిపారు. ఆయనవెంట ఎంఈవో జే.కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు మంజుషారాణి, తాజా మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఉన్నారు.

ముగ్గురికి షోకాజ్ నోటీసులు

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి ప్రాథమిక పాఠశాలను డీఈవో నారాయణరెడ్డి సందర్శించి పనుల పురోగతిపై ఆరాతీయగా, అక్కడ ఇంకా అమ్మ ఆదర్శ పాఠశాల పనులే ప్రారంభించకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేస్తూ ప్రధానోపాధ్యాయురాలు అనురాధకు డీఈవో షోకాజ్ నోటీస్ జారీ చేశారు. మండలంలోని రామపురం గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించగా ఆ పాఠశాలల్లో ప్రిన్స్‌పాల్ మధుప్రకాశ్, ఎస్‌వో అనిత పాఠశాలల్లో లేనందున వారికి నోటీస్‌లు జారీ చేశారు.

యాదగిరిగుట్ట రూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దకందుకూర్ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు తాగునీరు, విద్యుత్ సరఫరా అభివృద్ధి పనులను గురువారం జడ్పీ సీఈవో శోభారాణి పరిశీలించారు. ఆమెతో స్థానిక ఎంపీడీవో నవీన్‌కుమార్, బి.పూర్ణచందర్ ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



మంత్రిని అభినందిస్తున్న ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌రెడ్డి, వీరేశం

భువనగిరి టౌన్/ భువనగిరి అర్బన్, మే 23: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో బర్త్‌డే కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డిని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా ఉన్నారు.

సంక్షిప్తంగా..

వలిగొండ: మండలంలోని అరూరు గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, శ్రీనివాస్, మత్స్యగిరి పాల్గొన్నారు.

వలిగొండ: అకాల వర్షాలతో మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రొద్దుటూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు.

రామన్నపేట: పట్టభద్రుల ఉప ఎన్నిక నేపథ్యంలో పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేటకు చెందిన ఆర్బీఐ రక్షక్ జిల్లా మహిళా కన్వీనర్ కళ్యం ధర్మ నీల కోరారు.

అడ్డగూడూరు: జానకీపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వెంకటయ్య భార్య కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. నాయకులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ అంజయ్య ఉన్నారు.

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన మంచోజ అంజయ్య, ఓర్సు నరసింహ, అయిలి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మాజీ సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5వేలతో పాటు, 50 కిలోల బియ్యం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, మహేష్, రాము, శ్రీరామ్‌రెడ్డి ఉన్నారు.

రాజాపేట: మండలం చల్లూరు గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ అర్కాల గాలిరెడ్డిని బీఆర్ఎస్‌నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తీర్మానించామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొల్లేపల్లి రాంరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి కాంగ్రెస్‌కు సహకరిస్తున్నారనే ఆరపణపై చర్య తీసుకున్నట్లు తెలిపారు.

రాజాపేట: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సౌకర్యాలను వెంటనే పూర్తి చేయాలని రాజాపేట ఎంపీడీవో నాగమణి కోరారు. గురువారం రాజాపేట ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలకు కేటాయించిన పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, సహదేవ్, నర్సింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: పట్టభద్రుల సమస్యలను పరిష్కరించాలని పట్టభద్రుల సంఘం మండలనాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, స్వయం ఉపాధి కోసం రూ.10లక్షలు వడ్డీ లేని రుణాల్ని అందించాలన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారం



పట్టభద్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి టౌన్, మే 23: కాంగ్రెస్‌తోనే ప్రజల అభివృద్ధి, సంక్షేమం, సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలో పలు విద్యా సంస్థలు, కార్యాలయాల్లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం ఆయన మాట్లాడారు. అధికార పార్టీతోనే విద్యారంగ, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, కూర వెంకటేష్, డి.రాములు, ఈరపాక నర్సింహ, ప్రైవేట్ యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి కోసం అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్‌ను గెలిపించాలని భూదాన్‌పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ కోరారు. గురువారం పట్టణంలోని ఆయా వార్డుల్లో ఎచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్‌తోపాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీత సుధాకర్, సంచార జాతుల సంఘం అధ్యక్షులు చిన్న యాదగిరి, స్థానిక నాయకులు పెంట నవీన్, వేముల నరేష్, ఆటిపాముల ధర్మేందర్ పాల్గొన్నారు.

వలిగొండ: ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాయకులు ఎడవెలి యాదగిరి, చిలుముల సత్తిరెడ్డి, పల్లెర్ల సుధాకర్, ఉక్కుర్తి స్వామి, సైదులు, చంద్రయ్య, స్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నిలదీసే వారినే మండలికి పంపాలి



మోత్కూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

రాజాపేట/ భువనగిరి టౌన్/ మోత్కూరు, మే 23: సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే వారినే శాసన మండలికి పంపాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వారు ఆయా మండలాల్లో వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. రాజాపేట మండల కేంద్రంలో గొంగిడి సునీత ప్రచారాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేట్‌లను కలిసి ఓటును అభ్యర్థించారు. (కార్యక్రమంలో నాయకులు బొల్లేపల్లి రాంరెడ్డి, గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, భాస్కర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, తిరుమలేష్, సిద్దులు, నర్సింహులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మద్దతుగా గురువారం భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడారు. నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, నాయకులు చింతల కిష్టయ్య, ఇబ్రహీం, ఏవి కిరణ్, జనగాం పాండు, జడల అమరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

● పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎవరూ ఊహించనంత అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. నల్లగొండ, ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో భాగంగా మోత్కూరు ఆర్యవైశ్యభవన్‌లో నిర్వహించిన పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు మేఘారెడ్డి, యాకూబ్‌రెడ్డి, మర్రి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు కుతాటి సురేష్, ఎంపీటీసీ బందారపు సుమలత అందెల హరీష్‌యాదవ్ పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ పలుసం రమేష్, నాయకులు సంజీవరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశం, ప్రభాకర్, శాంతికుమార్, అఫ్రోజ్, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను ప్రజలు ఆదరించాలి



నారాయణపురంలో మాట్లాడుతున్న బిక్షంగౌడ్

భువనగిరి రూరల్/ అడ్డగూడూరు/ ఆలేరు రూరల్/ సంస్థాన్ నారాయణపురం, మే 23: బీజేపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నర్ల నర్సింగరావు కోరారు. గురువారం మండలంలోని నందనం, అనాజిపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు చిర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. నాయకులు మాటూరి అనిల్, మట్ట ఆంజనేయులు, గొర్ల రాములు, నగేష్ ఉన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాయల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు కే.ఎస్ రత్నం, కడియం రామచంద్రయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు.

●ఆలేరులో బీజేపీ నాయకురాలు కాదూరి కరుణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, సిరిగె శ్రీనివాస్, గంగేష్, నరేందర్, రాజు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో బీజేపీ నాయకులు దోనూరు వీరారెడ్డి, దూడల బిక్షంగౌడ్, సురివి రాజుగౌడ్, జగత్‌కుమార్ పాల్గొన్నారు.

హెచ్‌డబ్ల్యూవోలకు పదోన్నతులు కల్పించాలి : లాల్‌సింగ్



లాల్‌సింగ్ సన్మానిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి అర్బన్, మే 23: సాంఘిక వసతి గృహాల సంక్షేమ అధికారులకు పదోన్నతులు కల్పించాలని గిరిజన వసతి గృహాల సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె.లాల్‌సింగ్ కోరారు. యాదగిరిగుట్ట రెడ్డి సత్రంలో బి.రవీందర్‌నాయక్ అధ్యతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1ను పదోన్నతులు కల్పించాలని, డైట్ బిల్లులు గ్రీన్ చానల్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా బి.రవీందర్‌నాయక్ ప్రధానకార్యదర్శి డి.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా తిరుపతయ్య, ఎస్.తిరుమలరావు, ఎం.సుధాకర్‌లు ఎన్నిక కాగా సమావేశంలో నరేందర్, బాలకృష్ణ, సుధాకర్, విజయభారతి, రుక్మారెడ్డి, చిన్ననాయక్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

మోత్కూరు, మే 23: మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైద్రాబాదు జూబ్లీహిల్స్ చిరంజీవి చారిటబుల్ ట్రస్టులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సన్మానించారు. ఆ సంస్థ అధ్యక్షుడు కుర్మేటి నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి బాగా సందీప్, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు చేతుల మీదుగా మోత్కూరుకు చెందిన ఎస్ ఎన్‌చారి, వెల్మినేటి జహంగీర్, దబ్బేటి సోంబాబు, సూరోజు భాస్కరాచారి, చాతరాశి అంజయ్య, కోక బిక్షం, లింగమల్లుకు జ్ఞాపికలు, శాలువాలతో సన్మానించారు.

బుద్ధుడి హృదయమే భారత రాజ్యాంగం



బుద్ధ జయంతి వేడుకలో పాల్గొన్న బుద్ధిస్టులు

చౌటుప్పల్ రూరల్, మే 23: బుద్ధుడి హృదయమే భారత రాజ్యాంగం అని బుద్ధిస్టులు చిట్యాల రాజు, వేముల శేఖర్ అన్నారు. గురువారం బుద్ధ ఎడ్యుకేషన్ సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పంతంగిలో బుద్ధుడి 2568వ జయంతి, బుద్ధ పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుద్ధుడికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధుడి బోధనలు, త్రిశరనాలు, పంచశీల, అష్టాంగ మార్గం, ధ్యానం గురించి వివరించారు. బౌద్ధం మతం కాదు మానవుని జీవన విధానమన్నారు. కార్యక్రమంలో బిజమల్లేష్, ఊదరి వెంకటేష్ మహాజన్, వేములు మల్లిఖార్జున్, గిరి, బాస్కర్, కాకి సుందర్, శ్రీనివాస్, బోయ లింగస్వామి, శ్రీనివాస్, బోయ సుధాకర్, సునీత, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా వేంకటగిరి నృసింహుడి కల్యాణం

తుర్కపల్లి, మే 23: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని లక్ష్మీనర్సింహ స్వామి దివ్య క్షేత్రంలో గురువారం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతీ ఏటా స్వాతి నక్షత్రయుక్త అభిజిత్ శుభ లగ్నంలో నిర్వహించే వేంకటగిరి లక్ష్మీనర్సింహ స్వామి వారి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. పచ్చని మామిడి తోరణాలు, పలు వివిధ పుష్పాలు మిరుమిట్లు కొలిపే విద్యుత్ దీపాలతో అందంగా దగదగా మెరిసే తీరున, ఆకాశమంత పందిరి, భూదేవంత పీటలు వేసిన తీరున కల్యాణ మండపాన్ని సాంప్రదాయ పద్ధతిలో అలంకరించి కల్యాణ మూర్తులను ప్రతిష్ఠించి వేద పడింతుల ప్రవచనాల నడుమ కల్యాణ వేడుక నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి దేవాస్థానం నుంచి యాదగిరిగుట్ట అనువంశిక ధర్మకర్త, చైర్మన్ భాస్కరాయణి నర్సింహమూర్తిశర్మ స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పూల హారాలు అందించారు. ఆలయ వంశపారంపర్య అర్చకుడు రమాకాంత్‌శర్మ ఆధ్వర్యంలో రామకృష్ణశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కల్యాణతంతు, కల్యాణోత్సవానికి ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనంతో కల్యాణ మంటప స్థలాన్ని శుద్ధి చేసి రక్షా బంధనం, పాదఘట్టం నిర్వహించారు. సుముహూర్తంలో కల్యాణమూర్తులకు జీలకర బెల్లం పెట్టారు. కన్యాదానం, మంగళ సూత్రధారణ జరిపించారు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న నర్సింహుడి కల్యాణోత్సవానికి మండల పరిసర గ్రామాల నుంచే కాకుండా హైద్రాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సిద్దిపేట తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కల్యాణోత్సవానికి హాజరయ్యారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు ఒడి బియ్యం పోశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని రథంపై ఊరేగించారు. కల్యాణోత్సవంలో తాజా మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ అంబటి చెన్నకిష్టయ్య, మాజీ జడ్పీటీసీ రంగ శంకరయ్య, నాయకులు కర్రె రాజ్‌కుమార్, కల్లూరి వెంకటనర్సింహరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, అంజిరెడ్డి, కర్రె ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు. కాగా కల్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొనగా ఆయనకు ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ ధానావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమిశెట్టి నర్సింహులు, భాస్కర్‌నాయక్, రాజారాంనాయక్, చంద్రహాస్ ఉన్నారు.



కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

సుద్దాలలో వేణుగోపాల స్వామి కల్యాణం

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామంలో గురువారం వేణుగోపాల స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు ప్రతాపురం వెంకటశేషాచార్యులు, వేప నర్సింహమూర్తి, వెంకటేశ్వర చార్యులు, నాయకులు గడ్డమీది పాండరి, బత్తిని రవి, వెంకన్న, మల్లయ్య, సత్తయ్య, మల్లేశ్, కృష్ణమూర్తి, సత్యనారాయణ లింగం, యాదగిరి పాల్గొన్నారు.